



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గుంటూరు పల్నాడు

శనివారం 12 జులై 2025 - పేజీలు 8




# బలమైన ఆర్థిక వనరు జనాభా..

- జనాభా నిర్వాహణకు ఉత్తమ పాలసీలు అమలు
- ప్రభుత్వ ఆఫీసుల్లో చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం
- జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ప్రపంచం ఆధారపడే పరిస్థితి
- దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తిని కొనసాగించాల
- రాష్ట్రంలో ఫెర్టిలిటి రేట్ పెరగాలి
- పంచ జనాభా దినోత్సవం అమరావతి సమ్మిట్‌లో ముఖ్యమంత్రి వెల్లది

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై మొదటి అమరావతి సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా

మిగతా 3లో

## పారిశుధ్య నిర్వహణలో గుంటూరుకు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం రావడం గర్వంగా ఉంది

### నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర వెల్లడి



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో నిర్వహించిన ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం (ఐవిఆర్ఎస్) పారిశుధ్య సర్వేలో గుంటూరు నగరపాలక సంస్థ రాష్ట్ర స్థాయిలో తొలి స్థానంలో నిలవడం అభినందయనీయమని నగర మేయర్ కోవెలమూడి రవీంధ్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఐవిఆర్ఎస్ బృందం పారిశుధ్య పనులకు సంబం దించి రాష్ట్రంలోని మునిసిపాలిటీలు, కార్పోరేషన్లలో చేపట్టిన ప్రజా అభిప్రాయ సర్వేలో గుంటూరు నగరపాలక సంస్థ 67 శాతంతో ప్రథమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ప్రజారోగ్య కార్మికులు ప్రతి రోజు ఇంటి నుండి చెత్త సేకరిస్తున్నారా, మీ ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోగా తొలగిస్తున్నారా, లేదా, మీ మునిసిపాలిటీలో డ్రైన్లను శుభ్రం చేస్తున్నారా లేదా అనే 3 అంశాలపై ఐవిఆర్ఎస్ బృందం చేసిన సర్వేలో గుంటూరు నగర ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపిన మేరకు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో గుంటూరు నగరపాలక సంస్థ ప్రథమ స్థానంలో నిలవడం అనందంగా ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో గుంటూరు నగరానికి మంచి పేరు తెచ్చిన ప్రజారోగ్య కార్మికులు, అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. గుంటూరు నగరంలో

మిగతా 3లో

## గురజాల తాహసిల్దార్ సస్పెండ్

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** గురజాల మండల తహశీల్దార్ వై వి బి కుటుంబరావు ని, శుక్రవారం సస్పెండ్ చేశారు. ఈ మేరకు., పల్నాడు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కుటుంబరావు దాచేపల్లి తహశీల్దార్ గా పనిచేశారు ఆ సమయంలో చేసిన మ్యుటేషన్ల పై. ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆయనను విధులనుండి సస్పెండ్ చేస్తూ 11-07-2025 పల్నాడు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు ఈ మేరకు గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి ఒక ప్రకటన విడుదల చేశారు

## వేగవంతంగా శంకర విలాస్ బ్రిడ్జి నిర్మాణం పనులు

- జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి వెల్లడి
- ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు నగరంలో శంకర్ విలాస్ నూతన ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న పాత బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను నిలిపి వేస్తున్నందున
ట్రాఫిక్ మళ్లించే ప్రత్యామ్నాయ మార్గాల్లో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మున్సిపల్ , పోలీస్ అధికారులను ఆదేశించారు.

మిగతా 3లో

# ఏ సమస్య వచ్చినా మీ నసీర్ ఉన్నాడు

- ఒక్క ఫోన్ కాల్ చేస్తే స్పందిస్తా
- సుపరిపాలన సువర్ణ అధ్యాయం
- మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో సుపరిపాలన సువర్ణ అధ్యాయమని, నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీ నసీర్ ఉన్నాడని గుర్తుంచుకోండని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన- మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నగరంలోని నాలుగో వార్డు మారుతి నగర్ ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ అభివృద్ధి సారథికి ఘన స్వాగతం పలికారు. తమ జీవితాల్లో వెలుగులు నింపేందుకు నడుంకట్టిన తమ నాయకుడును మనసారా ఆశీర్వదించారు. చెల్లీ.. మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ కు వచ్చారా ? ఎలా జరిగింది ? మీ బిడ్డల భవిష్యత్తుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బంగారు బాటలు వేస్తారని తెలిపారు. ఇక మీ పిల్లల గురించి చింతే లేదని, రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దబోతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ లీడరని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో



మిగతా 3లో

## పాఠశాలలో యూనిఫామ్ కిట్లను అందించిన ఎమ్మెల్యే డా.చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు విదేశీ పర్యటన ముగించుకొని ప్రజా సేవలో పాల్గొన్నారు నరసరావుపేట పట్టణంలో స్థానిక 3 వ వార్డు నందు సిలోమాన్ ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు యూనిఫామ్ కిట్లను అందించారు విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాల్ చైర్మన్ నాగసరపు సుబ్బారాయగుప్తా నరసరావుపేట బీజేపీ సమన్వయకర్త రంగశెట్టి రామకృష్ణ వార్డ్ టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆశయానికి గండి కొడుతున్న అధికారులు

▸ **పొగాకు కొనుగోళ్లు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్త పరిచిన ప్రత్తిపాటి**



**యడ్లపాడు, మేజర్ న్యూస్:** మండలంలోని స్పైసెస్ పార్క్ నందు ఉన్న బార్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మాజీమంత్రి, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట మరియు యడ్లపాడు కొనుగోలు కేంద్రాలు తెరిచి 20 రోజులు గడిచినా, ఇప్పటివరకు 5,000 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారని,పొగాకు కొనుగోళ్ల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అధికారుల తీరు తో నీరు గారి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోనే రైతులకు 99,000 క్వింటాళ్ల పొగాకు నిల్వ ఉందని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని, రోజుకు 300 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తే మిగిలిన నిల్వ ఎప్పుడు పూర్తవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. నెల రోజుల క్రితం యాప్ లో బుక్ చేసుకున్న రైతులకు కూడా ఇప్పటివరకు కొనుగోలు షెడ్యూల్ రాలేదని ఆయన అన్నారు.

**ప్రభుత్వానికి విజ్ఞప్తి :**

చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అయినప్పటికీ, క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందని, అధికారులు నిర్ణీత పరిమితికి మించి కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు సంతృప్తి చెందడం లేదని పుల్లారావు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, అవసరమైతే కొనుగోలు కేంద్రాలను పెంచాలని, అందుబాటులో ఉన్న గోడౌన్లను ఉపయోగించుకొని రైతుల వద్ద ఉన్న నిల్వలను తక్షణమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సకాలంలో కూలీలు దొరకక పొగాకు పండుటాకుగా మారి, రూ. 2,000 కు కూడా బయట అడిగే పరిస్థితి లేదని, దీనిపై ప్రభుత్వం స్పందించి రూ. 4,000 ధర నిర్ణయించి కొనుగోలు చేయకపోతే రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను మంత్రి అచ్చెన్నాయుడు, మార్క్ఫెడ్ ఇంచార్జ్ ఎండీ ఢిల్లీ రావు దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే ముఖ్యమంత్రిని కూడా కలిసి రైతుల సమస్యలను వివరించి, యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరతానని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చంద్రబాబు నాయుడు ఆదేశించిన విధంగా చివరి ఆకు వరకు పొగాకును కొనుగోలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి

▸ **ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరవు**




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఈ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులతో కాలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వేపురి.మధు హాజరయ్యారు వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 6400 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేసార కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకి, తల్లిదండ్రులకి , యువగళం పాదయాత్రలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత తుతూ మంత్రంగా కేవలం 600 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. బడ్జెట్ సమావేశాల నాటికి ఈ రాష్ట్రంలో 3900 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని, ఆ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం 2600 కోట్ల రూపాయలు కేటాయించిందని. కేటాయింపు కేటాయింపుగా ఉండిపోయింది తప్ప ఇంతవరకు ఒక్క విద్యార్థికి ఒక రూపాయి విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కానందువలన విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద నుండి మానసిక ఒత్తిడికి గురవు తున్నారని, ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని ఫీజులు చెల్లించలేక కళాశాలల్లోనే సర్టిఫికెట్లు ఉంచి ఉన్నత విద్య చదవలేక, మరో పనికి వెళ్లలేక, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు పీజీ విద్యను రచించడానికి శాపంగా మారిన జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.

## మాతాశ్రీ హాస్పిటల్ నందు 3D/4K విభాగంను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్:** నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు వినుకొండ రోడ్డులోని మాతాశ్రీ హాస్పిటల్ నందు 3D/4K లాప్రోస్కోపీ విభాగాన్ని ప్రారంభించారు కార్యక్రమనికి విచ్చేసిన ఎమ్మెల్యే చదలవాడను మరియు మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తాను హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా స్వాగతించారు పల్నాడు జిల్లా ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చిన లాప్రోస్కోపీ ఎక్యుమెంట్ పనితీరు గురించి మాతాశ్రీ అధినేత రామచంద్రరెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు ఇటువంటి ఆధునిక వైద్య సేవలను తీసుకురావడాన్ని ఆనందాన్ని వ్యక్తపరుస్తూ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే వారిని కోరారు.

## సూపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానికి 31,32 వార్డులలో ఏర్పాటుచేసిన సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమనికి నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు వార్డుకు వచ్చిన ఎమ్మెల్యేను వార్డు నాయకులు ఘనంగా ఆహ్వానిచారు బరంపేట వినాయకుని గుడి జెండా చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేసారు వార్డు నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగారు ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు పారిశుద్ధ్య కార్యక్రమాలు సచివాలయలాల సిబ్బంది పనితీరు అడిగారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమలను వివరించారు విద్య వ్యవస్థలో మంత్రి లోకేష్ తీసుకోవచ్చిన పలు అంశాలను వివ రించారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరు చదువుకోవాలనే ఆశయంతో పిల్లలం దరికి తల్లికి వందనం అందించారని తెలిపారు ఎటువంటి సమస్యలున్న నియోజకవర్గంలో ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాజీ మున్సిపల్ చైర్మన్ నాగవరపు సుబ్బరాయ గుప్త పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్ పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవీంద్ర అబ్దుల్ గఫార్ బీజేపీ సమన్వయకర్త రంగిశెట్టి రామకృష్ణ మన్నన్ షరీఫ్ టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ విద్యుత్ బకాయిలను వసూలు చేయాలి

▸ **ముస్లిం సేవా రాష్ట్ర అధ్యక్షులు సుభాని**




**గుంటూరు సిటీ మెజర్ న్యూస్:** సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డిని శుక్రవారం సంగడిగుంట విద్యుత్ భవన్ కు శుక్రవారం పర్యటనకు వచ్చిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మద్దాలగిరి చెందిన శ్రీ వెంకట శివ పార్వతి స్పిన్నింగ్ మిల్లుకు చెందిన రూ. 42 కోట్ల విద్యుత్ బకాయిపై ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది. షేక్ సుభానీ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మద్దాలగిరికి చెందిన వెంకట శివ పార్వతి స్పిన్నింగ్ కు రూ. 42 కోట్ల పైపడి విద్యుత్ బకాయి చెల్లించకుండా తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి 2022సంవత్సరం నుండి ఇప్పటివరకు రూ. 42కోట్ల పైబడి విద్యుత్ బకాయి చెల్లించలేదు. ఇటీవల కాలంలో వివిధ పత్రికలో వెలుగులోకి రావడంతో మద్దాలి గిరికి ఫారం–A, ఫారం– B, ఇచ్చినప్పటికీ అతనిలో ఎటువంటి స్పందన లేదని కాబట్టి ఫారం – C వెంటనే ఇచ్చి రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద అతని ఆస్తులు స్వాధీనం వేసుకొని బకాయి జమ చేయాలనీ,లేనిచో ఇప్పటికే తన పేరు మీద ఆస్తులను వేరే పేరు మీద బదిలీ చేయించారు.. ఈ ఆస్తులు కూడా బదిలీ చేసి విద్యుత్ బకాయి చెల్లించకూడదనే ఉద్దేశం ఉంది. కావున మీరు వెంటనే రూ. 42 కోట్ల విద్యుత్ బకాయిని జమ అయ్యే విధంగా చర్యలు తీసుకొని, ఆ రూ. 42 కోట్ల విద్యుత్ బకాయి చెల్లించకుండా కారణమైన అప్పటి అధికారులపై ఉద్యోగం నుంచి తొలగించి శాఖపరమైన చర్యలు తీసుకొని విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలని కోరుచున్నాము.

# దుగ్గిరాలలో ఘనంగా వైద్యుల వక్షోత్సవం





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో. గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యుల వక్షోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా భారతరత్న బీసీ . రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 30 మంది ఆశా కార్యకర్తలకు వాటర్ బాటిల్స్ను అందజేశారు . ఈ మని, దుగ్గిరాల, ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు అబ్దుల్ రహమాన్, ఇందిరా, రహీమున్నీసాలను పూలమాల లతో శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. తదనంతరం సభకు హాజరైన అతిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమానికి హాజరైన అతిధులు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిసి రాయ్ అత్యంత ప్రతిభా. వంతుడైన వైద్యుడిగా కొన్ని ఆడారు. వెస్ట్ బెంగాల్ కోల్కత్తా నగరంలో పలు వైద్య కళాశాలలను వైద్యశాలలను ,నర్సింగ్ కళాశాల లను. స్థాపించడంలో కీలక పాత్ర పోషించా రని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, పసుపులేటి గణేష్ ,కొంగర జోగేంద్ర. ప్రసాద్, జెట్టి బాలరాజు, ఎం .వెంకటేశ్వర్లు, షేక్. సుభాని, కే .నాగయ్య, జి .శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బలమైన ఆర్థిక వనరు జనాభానే..

**మొదటిపేజీ తరువాయి**

హాజరయ్యారు. ఈ సందర్భంగా జనాభా నిర్వహణా విధానం ప్రతి కుటుంబం ముఖ్యం-మీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.

**ప్రత్యుత్పత్తి రేటు పెరగాలి**

సమైక్యాంధ్రలో జనాభా నియంత్రణను ఉద్యమంలా చేపట్టామని, ఇప్పుడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అగ్రదేశాలతో భారత్ పోటీ పడుతోందంటే దానికి జనాభానే కారణమని అన్నారు. 'ఒకప్పుడు జనాభా పెద్ద సమస్యగా ఉండేది. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చాను. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చేస్తూ చట్టాన్ని తెచ్చాను. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. దేశం అంటే రాష్ట్రాలు, ప్రాంతాలు, పట్టణాలు, సరిహద్దులు, భూభాగాలు మాత్రమే కాదు, దేశం అంటే మనుషులు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మన బలం మానవ వనరులు**

1989 జూలై 11న ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరిన సందర్భంగా ఐక్యరాజ్య సమితి జూలై 11వ తేదీని ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు. 'ఈ రోజు ప్రపంచంలో 10 నుంచి 24 ఏళ్ల వయసు ఉన్నవారు 1.8 బిలియన్లు ఉన్నారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు. కానీ జనాభా ఉన్న దేశాలవైపే అగ్రరాజ్యాలు చూడాల్సి వస్తోంది. జనాభా ఎప్పటికీ భారం కాదు...అదే మనకు తిరుగులేని ఆస్తి. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలో అభివృద్ధి సాధ్యమా అనే పరిస్థితి నుంచి ఆ జనాభానే మనకు అడ్వాంటేజ్‌గా మారింది. 140 కోట్ల జనాభా కలిగి ఉన్న మన దేశం చైనాను కూడా వెనక్కు నెట్టింది' అని ముఖ్యమంత్రి అన్నారు.

**యువశక్తి తగ్గి...వృద్ధులు పెరుగుతున్నారు**

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జనాభాతో పాటు జననాల రేటు తగ్గిపోతోందని చంద్రబాబు అన్నారు. యువశక్తి తగ్గిపోయి వృద్ధులు పెరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేట్ నిలిచిపోతుంది. భవిష్యత్‌లోనూ సమస్యలు వస్తాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేట్ పడిపోతోంది. అమెరికాలో 1.62 శాతం, యూకేలో 1.54 శాతం, హంగేరిలో 1.50 శాతం, ఫ్రాన్స్‌లో 1.49 శాతం, రష్యాలో 1.47 శాతం, జర్మనీలో 1.46 శాతం, కెనడాలో 1.33 శాతం, జపాన్‌లో 1.23 శాతం, చైనాలో 1.02 శాతం, సింగపూర్‌లో 0.96 శాతం ఉంది. సంపన్న దేశాల్లో తక్కువ జననాల రేటు కన్పిస్తోంది. 2.1 కంటే తక్కువ ఉంటే జనాభా తగ్గిపోతుంది. మన దేశంలో బీహార్ 3.0, మేఘాలయ 2.9, యూపీ 2.4, జార్ఖండ్ 2.3, మణిపూర్ 2.2, తమిళనాడు 1.8, తెలంగాణ 1.8, కేరళ 1.8, కర్ణాటక 1.7, ఏపీ 1.7 శాతంగా ఉన్నాయి. జనాభా సమతుల్యత సాధించాలంటే 2.1 రేట్ ఉండాలి. అప్పుడే జనన మరణాలు సమతుల్యంగా ఉంటాయి' అని సీఎం వివరించారు.

**పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు**

పిల్లలను కనేవారికి కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఆయా దేశాల్లో పిల్లలను కనే వారికి ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి వేదికపై చదివి వినిపించారు. 'జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతో పాటు పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువమంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయంతో పాటు తక్కువ రెంట్‌తో ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియా దేశంలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు, ఐవిఎఫ్ గర్భధారణకు సాయం చేస్తున్నారు. సింగపూర్ దేశంలో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు అందిస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండవ బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే రూ.12 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నారు' అని వివరించిన సీఎం.. మరికొన్ని దేశాలు ఇస్తున్న ప్రోత్సాహకాలను కూడా వివరించారు.

**అగ్రస్థానంలో భారతీయులే**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మన దేశంలో సుస్థిర పాలన, అభివృద్ధి జరుగుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలతో 1995లో టెక్నాలజీ విప్లవం వచ్చిందన్నారు. ఐటీతో ప్రపంచవ్యాప్తంగా మన భారతీయులు అగ్రస్థానంలో నిలిచారన్నారు. 'అమెరికాలో 43 దేశాలకు చెందిన 125 మంది బిలీనియర్లలో మనవారు 10 మంది ఉన్నారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం మన భారతీయులకే వస్తోంది. 2047 వరకూ జనాభా పరమైన ప్రయోజనం ఉన్నప్పటికీ... సరైన సమయంలో పరిష్కార మార్గాలు అవలంభిస్తే విజేతలుగా నిలుస్తాం. ప్రపంచంలో ఉన్నవారిని కలుపుకుని చూసుకుంటే గ్రోత్‌రేట్‌లో 4వ స్థానంలో ఉన్నాం. మనం తీసుకునే పబ్లిక్ పాలసీలు ఆర్థిక అసమానతలు తొలగించి, మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వగలిగినప్పుడే నిజమైన సుస్థిరత సాధ్యమవుతుంది.' అని అన్నారు.

**ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడం లేదు**

జనాభా తగ్గిపోతే వృద్ధి రేటు పడిపోతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలపై సమావేశంలో పోల్ నిర్వహిస్తే ఇద్దరు పిల్లలుండాలని 67.41 శాతం మంది, ఒకరే ఉండాలని 12.34 శాతం మంది, ముగ్గురు పిల్లలుండాలని 19.88 శాతం మంది అభిప్రాయపడ్డారని వివరించారు. పిల్లలను కనడానికి యువత ఆస్తకి చూపడం లేదని, చాలా మంది భార్యాభర్తలు పిల్లలను వద్దనుకునే పరిస్థితికి వచ్చారని అన్నారు. ఖర్చులు పెరుగుతాయని పిల్లల్ని కనడానికి ఇష్టపడటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

**ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయి**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, రానురాను అవి కనుమరుగవుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. 'గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కరికీ 5 కేజీల చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువమంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చేదానిపై ఆలోచిస్తున్నాం. దక్షిణ భారత దేశంలో జనాభా తగ్గిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో పార్లమెంటు సీట్లు పెరుగుతాయి.. కానీ దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోతాయని కొందరు ఆందోళన చెందుతున్నారు. ' అని అన్నారు.

**మహిళల కష్టాన్ని గుర్తించాం..**

తాను మహిళా పక్షపాతినని, కొందరు మగవాళ్లు ఇంటి బాధ్యత అంతా ఆడవాళ్లదే అన్నట్టు వ్యవహరిస్తారని, అది సమంజసం కాదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆడ, మగ ఇద్దరూ సమానమేమనని, మగవారితో సమానంగా మహిళలు పనిచేస్తున్నారని అన్నారు. 'సాఫ్ట్ వేర్ రంగంలో భర్తల కంటే భార్యల ఆదాయమే ఎక్కువ ఉంది. మహిళా శక్తి గుర్తించి న్యాయం చేసిన టీడీపీ. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారు. మహిళా యూనివర్సిటీ పెట్టారు. ఇంటికే పరిమితమైన మహిళల కోసం నేను డ్వాక్రా, మెప్మా సంఘాలు పెట్టి ఆర్థిక చేయూత అందించాను. నా తల్లి కట్టెల పొయ్యిపై వంట చేసేప్పుడు పడిన కష్టం చూసి ఏ ఆడబిడ్డకు అలాంటి కష్టం రాకూడదని దేశంలోనే మొదటిసారిగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. మహిళలకు కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. ఆర్టీసీ కండక్టర్లుగా నియమించాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు.

**సభికులతో ముఖాముఖి..**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన తొలి సదస్సుకు వచ్చిన వారితో ముఖ్యమంత్రి కాసేపు మాట్లాడారు. జనాభా నిర్వహణపై వాళ్ల అభిప్రాయాలు అడిగారు. ఈ క్రమంలో కొందరు తమ అభిప్రాయాలు చెప్పడంతో పాటు.. కొన్ని సందేహాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'నేను ఇటీవల కుప్పం వెళ్లినప్పుడు ఒక ఉమ్మడి కుటుంబాన్ని చూశా. మూడు తరాలవారు కలిసి ఉంటున్నారు. పనులే కాదు సంపద కూడా వారు పంచుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా ఎక్కువ మంది ఉంటే తక్కువ డబ్బు ఇస్తున్నాయి. ఇకపై జనాభా నియంత్రణ కాకుండా జనాభా నిర్వహణ విధానంతో ముందుకెళతాం. జనాభా పెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెడతాం. ఎక్కువ మంది పిల్లలను కనేవారికి ప్రోత్సాహకాలు అందిస్తాం. పిల్లలు ఇంటికి సంపద. పిల్లలు పుడితే ఇంటికి కళ వచ్చిందని సంబరాలు చేసుకునేవాళ్లం. ఎన్టీఆర్ తాతమ్మ కల అనే సినిమా తీశారు. ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని అందులో చూపించారు. పిల్లలను కనే వరం భగవంతుడు మహిళలకు ఇచ్చాడు.' అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ మహేంద్ర దేవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్.ప్రకాశమ్మ, ప్రొఫెసర్ సంజయ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏ సమస్య వచ్చినా మీ నసీర్ ఉన్నాడు

**మొదటిపేజీ తరువాయి**

విద్య, వైద్య రంగాల్లో ఉన్నతమైన ప్రగతి సాధిస్తున్నామని వెల్లడించారు. విద్యాపరంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తున్నామని, వైద్య రంగంలో దాతలు, ప్రభుత్వ సహకారంతో మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీజీహెచ్ రూపురేఖలు మార్చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా వైద్యానికి ఇక్కడికే వస్తున్నారని చెప్పారు. ప్రతి గడపలోనూ సంతోషం కనిపిస్తోందని అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విద్యాపరంగా ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదిస్తే వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు అన్ని వార్డుల్లో రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి పనులు ప్రారంభించామని తెలిపారు. కొన్ని పనులు పూర్తయ్యాయని, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు. వీటిని కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, రబ్బాని, హుస్సేన్, జాగర్లమూడి శ్రీనివాసరావు, అన్వర్, గుడిపల్లి వాణి, అచ్చుయ్ కిరణ్, నాగిరెడ్డి, శ్రీను నాయక్, అందే వెంకట్, ఆషా, సద్దాంహుస్సేన్, ఇర్షాద్, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### పారిశుధ్య నిర్వహణలో గుంటూరుకు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం రావడం గర్వంగా ఉంది

**మొదటిపేజీ తరువాయి**

ప్రజారోగ్య విభాగంలో శానిటేషన్ మెరుగ్గా జరిగేలా పలు విప్లవాత్మక చర్యలు తీసుకున్నామని, అందులో భాగంగా 23గా ఉన్న శానిటేషన్ డివిజన్లను పర్యవేక్షణ సులభం కోసం 57 ఎన్నికల వార్డ్ లను ఒక్కో శానిటేషన్ డివిజన్ గా మార్చా మన్నారు. నగరంలోని జీఎంసి కార్మికులకు తోడుగా రోజువారీ వేతనంపై అదనపు కార్మికులను ఏర్పాటు చేసుకొని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడుతున్నామన్నారు. రానున్న కాలంలో నగరంలో సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్, ప్రతి ఇంటికి ఆర్ఎఫ్ఐడి ట్యాగ్ లను ఏర్పాటుకు చర్యలు తీసుకుం టున్నామని, తద్వారా నగర ప్రజలకు మరింత మెరుగైన పారిశుధ్యం అందడం ద్వారా భవిష్యత్ సర్వేలో నూరు శాతం మార్క్ లు సాధించేలా కృషి చేయాలన్నారు.

## వేగవంతంగా శంకర విలాస్ బ్రిడ్జి నిర్మాణం పనులు

**మొదటిపేజీ తరువాయి**

శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులపై ఆర్ అండ్ బి, నగరపాలక సంస్థ, పోలీస్, విద్యుత్తు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న శంకర విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి కూల్చివేత పనులు ప్రారంభిస్తున్నందున బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రత్యామ్నాయంగా గుర్తించిన రహదారుల్లోకి వాహనాలను మళ్లింపు పై ట్రైల్ రన్ ను నిర్వహించాలని. ట్రాఫిక్ పోలీసులకు సూచించారు.. ట్రాఫిక్ మళ్లింపు పై రూట్ మ్యాప్ లతో సహ నగర ప్రజలకు, వాహనదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగేలా ప్రచార మాధ్యమాల్లోనూ, మీడియాలోనూ, స్థానిక ఎలక్ట్రానిక్ ఛానెల్స్ లోనూ, ఫ్లెక్సీల ప్రదర్శన ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో మూడు వంతెన వద్ద , కంకర గుంట ఆర్ యు బి వద్ద వర్షం నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు అవసరమైన మోటర్లు , జనరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని, 24 గంటలు విధుల్లో ఉండేలా ప్రత్యేకంగా సిబ్బందిని నియమించుకోవాలని నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ మళ్లించే ప్రత్యామ్నాయ మార్గాల్లో రహదారుల అభివృద్ధి, మరమత్తు పనులు, ఆక్రమణలు తొలగింపు పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. విద్యాసంస్థల బస్సులన్నీ కంకరగుంట ఓవర్ బ్రిడ్జి మీద నుంచే ప్రయాణించాల్సి ఉన్నందున విద్యాసంస్థల నిర్వాహకులతో రవాణా శాఖ, విద్యాశాఖ అధికారులు సమావేశం నిర్వహించి విద్యాసంస్థలు ప్రారంభం, ముగిసే సమయాలు వేళల్లో అవకాశం ఉన్నంతవరకు అందరూ ఒకే సమయంలో కాకుండా గంట, అరగంట వ్యత్యాసంతో తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌ఓబి విస్తరణకు సంబంధించిన ప్రాంతాల్లోని భవనాల తొలగింపు పనులు వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీనివాసమూర్తి, నగరపాలక సంస్థ ఎస్ఈ శివ నాగమల్లేశ్వరరావు, సిటీ ప్లానర్ రాంబాబు, ట్రాఫిక్ సిఐ సింగయ్య, విద్యుత్ శాఖ అధికారులు, బ్రిడ్జి నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోర్టు భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన



**నరసరావుపేట, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా, గురజాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని గురజాలలో.10 వ అదనపు జిల్లా కోర్టు భవనం నిర్మాణం కోసం గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాల యం, ప్రాంగణం లోని య 0.81 సెంట్ల భూమిని కేటాయించాలని ప్రిన్సిపల్ జడ్జి, గుంటూరు వారు కోరారు. పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే శు క్రవారం స్థల పరిశీలన చేశారు. పరిశీలనలో గురజాల రెవిన్యూ డివిజన్ అధికారి వి. మురళీ కృష్ణ, గురజాల మండల రెవెన్యూ తహశీల్దార్ వై.వి.బి కుటుంబరావు, డిప్యూటీ తహశీల్దార్ డి. శ్రీనివాస రావు, గురజాల మండల సర్వేయర్ వి.ప్రసాదరావు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సెల్ఫోన్ మైనర్ డ్రైవింగ్‌లపై అవగాహన సదస్సు

- పట్టణ ట్రాఫిక్ సిఐ లోకనాథం





**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** నరసరావు పేట పట్టణంలో విట్ కాలేజీ అకాడమీలో గురు వారం సాయంత్రం పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావ్ ఆదేశాల మేరకు పట్టణ ట్రాఫిక్ సీఐ లోకనాథం విద్యార్థులకు ట్రాఫిక్ సెల్ఫోన్ మైనర్ డ్రైవింగ్ లపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుంది : మాజీ మంత్రి అంబటి రాంబాబు

- లోకేష్ రాజ్యం నడుస్తుంది
- చిత్తూరు ఎస్పీ, డీజీపీ, ఐజి చెంచాలుగా పనిచేస్తున్నారు
- హర్నిష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ జడ్జిమెంట్ పాటించిన పోలీసులు
- హామీలు నెరవేర్చకుండా కేసులు పెడుతున్నారు





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో దుర్మార్గమైన పోలీసు రాజ్యం, లోకేష్ రాజ్యం నడుస్తుందని, హామీలు నెరవేర్చకుండా కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ కు విచారణ నిమిత్తమై మాజీ మంత్రి అంబటి రాంబాబు, పొన్నూరు వైసిపి పొన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అంబటి మురళి ఎమ్మెల్సీ అప్పిరెడ్డి హాజరయ్యారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. రెంటపాళ్ల జగన్ పర్యటనలో 113 మందిపై కేసులు పెట్టారని కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన లో పాల్గొనడం వల్లే సత్తెనపల్లి పోలీసులు కేసులు పెట్టి నోటీసులు ఇచ్చారన్నారు. 1989 నుండి రాజకీయాల్లో ఉన్నాను. ఇలాంటి విచిత్రమైన పరిస్థితి ఎప్పుడు లేదన్నారు. ప్రభుత్వం పోలీసులు ఒకేలా వ్యవహరిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటనలో 1300 మంది పోలీసులను అడ్డుకోవడానికి పెట్టారన్నారు. 113 మంది వైసీపీ కార్యకర్తలపై కేసులు పెట్టారని, అర్నిష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ జడ్జిమెంట్ బేస్ చేసుకుని ఏడు సంవత్సరాల లోపు కేసులకు బెయిల్ ఇవ్వాల్సిన పోలీసులు నిబంధనలు ఉల్లంఘించారన్నారు. పోలీసులు శాంతి భద్రతలను కాపాడాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ బంగారు పాళ్యం పర్యటనకు వెళితే ఆ జిల్లా ఎస్పీ రౌడీషీట్ తెరుస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడన్నాడు. చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ ఒక రౌడీలా వ్యవహరించాడని, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి చంద్రబాబు చెంచలుగా పని చేస్తున్నారున్నారు. ఐపీఎస్ మణికంఠ వైసిపి కార్యకర్తల కు నాయకులకు క్షమాపణ చెప్పాలన్నారు. జిల్లా ఎస్పీలు పోలీసులు లాగా వ్యవహరించడం లేదని, ఇదే కొనసాగితే పోలీసుల మీద ప్రైవేట్ కేసులు పెడతామన్నారు . లోకేష్ చెప్పినట్లు చట్టం చేతిలోకి తీసుకొని వ్యవహరిస్తున్నారు పోలీసులు అన్నారు. అమ్మ ఒడి కాపీ కొట్టి తల్లికి వందనం అని పేరు మార్చారని తల్లికి వందనం ఆలోచన లోకేష్ ది అని చంద్రబాబు డప్పులు కొడుతున్నారని ఎద్దేవ చేశారు. చంద్రబాబు తెలిసింది ఎదురు తిరిగిన వారి వారిపై కేసులు పెట్టడం, వెన్నుపోటు పడటం మాత్రమే అన్నారు.

# జగన్ బంగారుపాళ్యం పర్యటన అంతా జగన్నాటకమే

- జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రిగా చేసిన జగన్ చట్టాలను, పోలీసులను గౌరవిస్తూ పార్టీలో వారికి, ప్రజలకు కూడా ఆదర్శంగా నిలవాలి. కానీ వేలాదిమందితో దండయాత్రలు చేస్తూ ప్రభుత్వాన్ని, పోలీసులను, ప్రజలను భయపెట్టి రాజకీయంగా పైచేయి సాధించాలనుకోవడం అమానుషమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర –కో కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జగన్ రాజకీయాలు చేయాలనుకుంటే దానికి ప్రజాస్వామ్యబద్ధమైన పద్ధతులున్నాయని వెల్లడించారు. ప్రజాస్వామ్య యుతంగా గెలిచిన ప్రజా వేదిక అసెంబ్లీకి రాకుండా వీధి నాటకాలకు తెరతీయడం ఆయన, వ్యూహాత్మకంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించటం దారుణమన్నారు. బలప్రదర్శనలతో సామాన్య ప్రజలు కూడా భయపడేలా చేసి పబ్బం గడుపుకోవాలను కోవడం అప్రజాస్వామికమన్నారు. జగన్ ఇంటి నుంచి అడుగు బయటపెడితే చాలు జరిగేదంతా జగన్నాటకమేనని బాలాజి ఎద్దేవా చేశారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం అంతా నడిపిస్తూ, . ఏదో జరిగిపోతోందంటూ ప్రజల్ని భ్రమింపచేసేలా పక్కా పథకాన్ని రచించి దాన్ని తు.చ. తప్పకుండా పాటిస్తూ నాటకాన్ని రక్తి కట్టిస్తారని చెప్పారు. ముందస్తు స్క్రిప్ట్ ప్రకారం కార్యకర్తలే చుట్టూ ఉండేలా చూసుకుని యాత్ర కొనసాగించారన్నారు. ఇటువంటి నాటకాల వల్లే గత ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారని, ప్రతి పక్ష హోదా లేకుండా 11 సీట్లకు పరిమితం చేశారని తెలిపారు. బలప్రదర్శనలతో ప్రజల మనసులను గెలవలేరన్న సత్యం తెలుసుకోవాలని హితవు పలికారు.

# మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అధికార ప్రతినిధిగా న్యాయవాది బొక్కా సంగీత రావు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధికార ప్రతినిధిగా బొక్క సంగీత రావు నియామకం జరిగింది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు యమ్ యల్ ఎఫ్ రాష్ట్ర ఇంచార్జి సీనియర్ న్యాయవాది పూసులూరి జీవా అధ్యక్షతన గుంటూరు లో జరిగిన పత్రిక సమావేశం లో సత్తెనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది బొక్కా సంగీత రావు ని ఉమ్మడి గుంటూరు (గుంటూరు, బాపట్ల,పల్నాడు )జిల్లా అధికార ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సంగీత రావు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా లో న్యాయవాదుల సమస్యలు పరిష్కారం దిశగా పని చేస్తాను అని అదేవిదంగా మాదిగల ముప్పై ఏళ్ల చిరకాల కోరిక యస్సి వర్గీకరణ కూటమి ప్రభుత్వంలో నెరవేరడం మాదిగ జాతి ప్రజల అదృష్టం అని అందుకు సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ రథసారథి మంత్రివర్యులు నారా లోకేష్ లకు సంగీత రావు ధన్యవాదములు తెలిపారు.

# నూతనంగా దంత వైద్యశాల ప్రారంభోత్సవం

- డాక్టర్ ఎ కళ్యాణ్ కుమార్, టీ ప్రభావతి



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గుంటూరులోని ఫేజ్ –1, మహాత్మా గాంధీ, ఇన్నర్ రింగ్ రోడ్డు నందు కళ్యాణ్ దంత వైద్యశాల శుక్రవారం నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ ఏ కళ్యాణ్ కుమార్, టీ ప్రభావతి మాట్లాడుతూ రూట్ కెనాల్ ట్రీట్మెంట్, స్మైల్ డిజైనింగ్, క్రౌన్ అండ్ బ్రిడ్జెస్, ఇంప్లాంట్స్, హైబ్రిడ్ డెంటిరీస్, టీత్ వైటనింగ్, ఆర్థోడ్నిటిక్స్ , క్లీనింగ్ ఏలెంజెర్స్, ఓరల్ ఫేషియల్ ప్లెయిన్ , వరల్డ్ ఫేషియల్ క్లీనింగ్ చూడబడునని అంతేకాకుండా ఎయిర్ ప్లాంటేషన్, కాస్మోటిక్ వంటి వాటిని చూడబడతాయని ఆయన తెలిపారు. నగర ప్రజలు వైద్యశాలకు విచ్చేసి దంత సమస్యలను అతి తక్కువ ఫీజుతో ట్రీట్మెంట్ అందిస్తామని డాక్టర్ తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పేషెంట్లకు అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# టి జె పి యస్ కళాశాలలో ఘనంగా తల్లిదండ్రుల సమావేశం



**గుంటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం టి జె పి యస్ కళాశాల లో ఇంటర్మీడియట్ విద్యారుల తల్లితండ్రులు అధ్యాపకుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కార్పొరేటర్ ఇ వరప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాధ్యతగా చదువుకోవాలని, తల్లి తండ్రుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకుని శ్రద్ధగా ప్రతి రోజు కళాశాల కు వచ్చి మీరు అనుకున్న గొప్ప లక్ష్యాలు నెరవేర్చుకుని జీవితాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వం మీకు ఇస్తున్నటువంటి తల్లికి వందనం వంటి పథకాలు వినియోగించుకుని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తల్లితండ్రులు వాళ్ళ అభిప్రాయాలు తెలియచేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు తల్లి తండ్రులకు కళాశాల యాజమాన్యం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి, పి జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి, ఇంటర్మీడియట్ ఇంచార్జ్. జి. సురేష్ కుమార్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# గణపవరం సెక్షన్‌లో విద్యుత్ దాడులు

- రూ. 1,85,600ల అపరాధ రుసుము



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** నాదెండ్ల మండలం గణపవరం సెక్షన్ పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు చిలకలూరిపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. అశోక్ కుమార్ , గణపవరం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. వీరేంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గణపవరం సెక్షన్ పరిధిలోని 14గ్రామములలో సి ఆర్ డి ఎ సర్కిల్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ , విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఎం. శ్రీనివాస రావు నేతృత్వంలో గుంటూరు టౌన్ 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. ఏడుకొండలు, డీపీఈ అండ్ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి. హెచ్. వెంకటేశ్వర రావుఆధ్వర్యంలో గణపవరం సెక్షన్ పరిధిలోని 14 గ్రామాలలో నేడు మెరుపు దాడులు నిర్వహించారు. మొత్తం 29 బృందాలుగా ఏర్పడి నిర్వహించిన ఈ దాడుల్లో అనధికారికంగా అధిక లోడు విద్యుత్ వినియోగిస్తున్న 58 సర్వీసులను గుర్తించారు. వీరికి మొత్తం రూ. 1,85,600 అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, విద్యుత్ చౌర్యం అనేది సామాజిక నేరం అని, దీనికి జైలు శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఉన్నతాధికారుల ఆదేశాలతో అనధికార విద్యుత్ వినియోగంపై కేసులు కూడా నమోదు చేస్తామని, తరుచుగా ఇలాంటి దాడులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎ. గురునాథ రావు, ఎన్. మల్లికార్జునప్రసాద్, కె. రవి కుమార్, 11 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జూలకంటి





**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం లోని బోదిలవీడు గ్రామం నందు శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు 80 శాతం సబ్సిడీతో వ్యవసాయ డ్రోన్లను, హైబ్రిడ్ రకం కంది విత్తనాలను అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి గ్రామస్తులు మొదటగా పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం వ్యవసాయ డ్రోన్లను మరియు హైబ్రిడ్ కంది విత్తనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తన స్వహస్తాలతో వ్యవసాయ డ్రోన్లను ఎగురవేసి రైతులకు డ్రోన్ల వినియోగం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రైతులకు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ పరిపాలనలో రైతులకు అనేక రకాల వ్యవసాయ సంబంధిత యంత్రాలను, వ్యవసాయ అనుబంధ పరికరాలను, అదేవిధంగా ఉచితంగా మేలిమి రకమైన విత్తనాలను అందజేయడం ద్వారా రైతులకు భరోసా కల్పిస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయంలో తగు జాగ్రత్తలను పాటించి పెట్టుబడులను తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులకు పలు రకాల సూచనలను అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల వ్యవసాయ శాఖ అధికారులు, టిడిపి నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థని బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి : మద్దిరాల గంగాధర్





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ అన్నారు. మండలంలోని గారపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తేవడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి బిడ్డ విద్యాభ్యాసం చేయుటకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం ఆర్థిక సహాయం తల్లి బ్యాంక్ ఖాతాలో వేయడం జరిగింది. వసతి గృహాలు, పాఠశాల, కళాశాలలకు సన్న బియ్యం సరఫరా చేసి, నాణ్యమైన ఆహారాన్ని డొక్కా సీతమ్మ పేరు మీద భోజన పథకం అందించడమైనదని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే సంకల్పంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పేందుకు మెగా పీ.టీ.యం. కార్యక్రమం నిర్వహించడంతో ప్రాథమిక పాఠశాల నుండి జూనియర్ కళాశాలల వరకు కూటమి ప్రభుత్వం లో పండుగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఒక్కరోజు సమయం కేటాయించి, ఉపాధ్యాయులుతో పిల్లల చదువుల విషయంలో ఎదుర్కొంటున్న పలు విషయాలు తెలిపి, సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెనుముచ్చు రామారావు, గ్రామ సర్పంచి మేడారమణ, ఉప సర్పంచ్ కొండమీది రమాదేవి,శ్రీను, హైస్కూల్లో హెడ్ మాస్టారు శ్రీనివాస్ రావు, మాగులూరి కృష్ణారావు,విద్యా కమిటీ చైర్మన్ గడ్డం రాంబాబు, తోరటి గోవిందు,పొదిలి కోటేశ్వరరావు,పుష్పావతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారు : కన్నా



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** కూటమి ఏడాది పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పథకాలు అమలు చేస్తున్నామని శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. ముప్పాళ్ల మండలం, ఇరుకుపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో 15 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ డ్రైన్స్‌ను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం పూర్తిగా నాశనమైందన్నారు. ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ అందిస్తామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. గ్రామంలోని ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలతో నేరుగా చర్చించి పథకాల గురించి ఆయన వాకబు చేశారు. ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ఆయన స్వయంగా స్థానికులకు వివరించారు. ప్రతి ఇంటిలో సమస్యలు తెలుసుకొని, వాటిని పై టిడిపి యాప్‌లో స్వయంగా నమోదుచేసి, వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం లో సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ సాయం లక్షలాది పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :**

ముఖ్యమంత్రి సహాయ నిధి సీ.ఎమ్.ఆర్.ఎఫ్ సాయం లక్షలాది పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని, ప్రాణాంతక వ్యాధులతో బాధపడేవారికి నాణ్యమైన వైద్యసేవలు అందిస్తోందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శుక్రవారం ఆయన తన నివాసంలో పలువురు లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 54 మందికి మొత్తం రూ. 35.17లక్షల విలువైన చెక్కుల్ని అందించిన అనంతరం ప్రత్తిపాటి వారితో మాట్లాడారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండేవారు అనారోగ్యసమస్యలతో మంచం పడితే, ఆ కుటుంబాలు దిక్కుతోచని స్థితికి చేరుకుంటాయన్న ప్రత్తిపాటి, పేదల కన్నీళ్లు, కష్టాలు తెలిసిన వ్యక్తి కనుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ సాయంతో వారిని ఆదుకుంటున్నాడన్నారు. జగన్ తాను ముఖ్యమంత్రి కాగానే సీఎం.ఆర్.ఎఫ్ పంపిణీని నిలిపేసి, పేదల ఉసురుపోసుకున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి సొమ్మును కూడా పేదలకు ఇవ్వడానికి జగన్ కు మనసు రాకపోవడం నిజంగా దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమలా రవి, మద్దిబోయిన శివ, గ్రామ, వార్డు వివిధ హోదాలలో నాయకులు తదితరులున్నారు.



# తురకపాలెం సొసైటీ చైర్ పర్సన్‌గా శంకర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం తురకపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ చైర్ పర్సన్ గా చల్లావారిపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు తోట శంకర్ ను ప్రభుత్వం నియమించింది. పర్సన్స్‌గా గుంటూరు ప్రఖ్యాత్, గుమ్మా శ్రీ సుధేష్ణ దేవి నియమితులైనారు. అలాగే బుడంపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్ పర్సన్ గా మన్నెం శ్రీమన్నారాయణ, పర్సన్స్ గా ఓగిపోయిన వెంకటేశ్వరమ్మ, ఏటుకూరి బాలసౌరీలు నియమితులైనారు. ఈ సందర్భంగా వారిని కూటమి నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

# అనారోగ్య బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ : మంత్రి నాదెండ్ల మనోహర్



**తెనాలి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అనారోగ్య బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలిలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 50,35,290 లక్షల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 50 మంది అనారోగ్య బాధితులకు లబ్ధి పొందారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు తెనాలి నియోజకవర్గానికి ఏడాది కాలంలో 2 కోట్ల 90 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించామన్నారు. కూటమి ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసాయం అందించడంతో పాటు, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది అని మంత్రి స్పష్టం చేశారు. –కూటమి ప్రభుత్వం నిరుపేద అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తుందని అభయమిచ్చారు. ప్రజలు మంచి కార్యక్రమాలకు మద్దతుగా, కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు.

# విధులు పై అవగాహన ఉండాలి : తాసిల్దార్ ధనలక్ష్మి




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పోలింగ్ కేంద్రాల విధులు, నిర్వహణ, ఓటర్‌ల నమోదు, చేర్పులు, తొలగింపులుపై అవగాహన ఉండాలని పెదకూరపాడు తహసిల్దార్ ఎన్ ధనలక్ష్మి కోరారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరావతి మండలం నకు చెందిన బూత్ లెవెల్ ఆఫీసర్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ లు నిర్వహించవలసిన విధులు మరియు వారు ఓటర్ నకు ఏ దరఖాస్తులు ఏ సమయాలలో ఉపయోగించవలెనో అవగాహన పరిచారు. శిక్షణ అనంతరం శిక్షణ పై పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటి వంశీకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** సబ్ స్టేషన్ల లో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పట్టణంతో పాటు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నవిద్యుత్ డీఈఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. పట్టణంలో అన్ని ప్రాంతాల్లో సంబంధిత వేళల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. మండలంలోని వేలూరు, కుక్కపల్లివారిపాలెం, పంగులూరివారి పాలెం, తుర్లపాడు, సందేపూడి, పసుమర్రు, బొప్పూడి, కావూరు, కట్టుబడివారిపాలెం ప్రాంతములకు , నాదెండ్ల మండల పరిధిలోని గణపవరం టూ కావూరు రోడ్డు, అవిసాయపాలెం, కనపర్రు, ఇర్లపాడు, ఎండుగుంపాలెం, బుక్కాపురం, రాజుగారిపాలెం, గున్నావారిపాలెం, గణపవరం, రాజీవగాంధీ కాలనీ, బోస్ గారి మిల్, కోళ్లపారం, నాదెండ్ల, చిరుమామిళ్ల, గోరిజవోలు సంకరాత్రి పాడు, జంగాలపల్లి, తుబాడు గ్రామాలల సంబంధిత వేళల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. యడ్లపాడు మండలంలోని అన్ని గ్రామములకు పైన తెలిపిన ప్రాంతం,గ్రామములో గృహ, వ్యవసాయ,వాణిజ్య, చిన్న, భారీ పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నేడు పట్టణ, రూరల్ పరిధిలో విద్యుత్ కోత

**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా పట్టణ, మండల పరిధిలో శనివారం విద్యుత్ కోత ఉంటుందని డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. 11 కె వి లైన్లు మరమత్తులు, చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సంక్షేమం,అభివృద్ధి టిడిపి ధ్యేయం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం,అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ధ్యేయమని టిడిపి పెదకూరపాడు మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని అబ్బరాజుపాలెం, పెదకూరపాడు లోని 167 వ పోలింగ్ కేంద్రం పరిధిలో శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు పేరుతో ఇంటింటికి టిడిపి నాయకులు పర్యటించారు. గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు అందుతున్నాయా,గ్యాస్ సబ్సిడీ వస్తుందా,పిల్లలకు తల్లికి వందనం అమౌంట్ వచ్చాయా తదితర అంశాలపై టిడిపి బృందం సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి రాజు, అబ్బరాజుపాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు కొండవీటి ప్రసాద్, బెల్లంకొండ రాంగోపాల్రావు, గల్లా బాబురావు,వడ్లమూడి అప్పారావు, అంద్రా ప్రసాదు, షేక్ ముంతాజ్, కావూరి సుజాత,గుడిపూడి బాబురావు,మద్దినేని సత్యం,మిర్తీ మౌలాలి, అబ్జుల్లా, గంగినేని వెంకటేశ్వర్లు,గంగినేని లీలావతి పలువురు పాల్గొన్నారు.

## రైతుల వద్ద కందులు కొనుగోలు చేయండి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని కంది రైతుల వద్ద ఉన్న కందులు కొనుగోలు చేయాలని వినుకొండ దాల్ మిల్లర్స్‌ను ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. శుక్రవారం చీఫ్ విప్ కార్యాలయంలో ఆయన మిల్లర్స్‌తో సమావేశమయ్యారు. కందులు ధరలు తగ్గుతున్న నేపథ్యంలో నియోజవర్గం లోని ఐదు మండలాల రైతుల వద్ద ఉన్న కందులను మిల్లర్లు మెరుగైన ధర చెల్లించి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు, మిల్లర్లకు అనుకూలమైన ధరను మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా నిర్ణయించి సోమవారం నుండి కొనుగోలు ప్రారంభించాలని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని రైతుల వద్ద ఉన్న కందుల నిలువలను వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి ఆ నివేదిక ప్రకారం డాల్ మిల్లర్స్ ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆదేశించారు. సమావేశంలో వినకొండ డాల్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





## సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాణినాథ్





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డు,గ్రావెల్ రోడ్లను పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి ఏ బి వాణినాథ్ శుక్రవారం పరిశీలించారు. పెదకూరపాడు మండలంలోని బుచ్చయ్యపాలెం గ్రామంలో సుమారు మూడున్నర కిలో మీటర్ల పొలాలకు వెళ్లే దారికి ఇరువైపుల పిచ్చి చెట్లు పెరిగి రైతులు వ్యవసాయం నిమిత్తం పొలాలకు వెళ్లి వచ్చే సమయంలో పడుతున్న ఇబ్బందులను పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్‌కు ఆగ్రామ రైతులు విన్నవించారు. ఈవిషయంపై స్పందించిన ఎమ్మెల్యే ప్రవీణ్ జిల్లా పరిషత్ నిధుల నుండి 30 లక్షల రూపాయలను గ్రావెల్ రోడ్డుకు,5 లక్షల రూపాయలను సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించారు. కాంట్రాక్టర్ సిమెంట్ రోడ్డు పొలాలకు వెళ్లే గ్రావెల్ రోడ్ల పనులను వేగవంతం చేశారు. శుక్రవారం పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాణినాథ్,పంచాయతీ అసిస్టెంట్ ఇంజనీర్ డి రమేష్ బాబుతో కలిసి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు దశాబ్దాల కాలంగా పొలాలకు వెళ్లేందుకు రోడ్లు సక్రమంగా లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడ్డామని,రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు వేపుగాపెరిగి కొన్ని చోట్ల రోడ్డు దారి కూడా కనబడకుండా మూసుకుపోయిన పరిస్థితి ఉండేదని ఈరోడ్డు వేయడం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగపడు తుందని డి ఈ వాణినాథ్‌కు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ప్రవీణకు కృతజ్ఞతలు తెలిపారు. రోలింగ్తో రోడ్డును తొక్కిస్తుండటము,రోడ్డు నిర్మాణపు పనులను డిఈ వాణినాథ్ పరిశీలించి సంతృప్తిక రంగా ఉన్నాయని అన్నారు. రోడ్డువేసిన కొలతలను ఇంజనీరింగ్ అధికారులతో కలసి డిఇ వాణినాథ్ పరిశీలిం చారు. వారి వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వి త్రిలోక్ రెడ్డి,పి సుష్మ , బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్ర రావు,రైతులు ఉన్నారు.

## 10,000/- రూపాయల జరిమాన విదించిన న్యాయస్థానం




**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** గిరిమేరీ రాజిలిన్ భర్త రాబర్ట్, 55 సం, కులం:మాదిగ,2వ లైన్, మసీదు మాన్యం, వినుకొండ పట్టణం ముద్దాయి :-1 శ్రీగిరి స్వాతి భర్త కుమార్, 23సం,కులం: మాదిగ, శ్రీనివాస నగర్ వినుకొండ 2)పట్టేపురం రాజవరపు మారుతీ బాబు మారుతీ తండ్రి శ్రీను, సాయి నగర్, వినుకొండ మృతుడు గిరి కుమార్ తండ్రి రాబర్ట్, 30 సం, కులం: మాదిగ, శ్రీనివాస నగర్, వినుకొండ శిక్ష: ఇద్దరు ముద్దాయిలకు జీవిత ఖైదు శిక్ష మరియు 10,000/- రూపాయల జరిమాన ఫిర్యాదికి ముగ్గురు కుమారులు సంతానం అయినట్లు, వారిలో పెద్ద కుమారుడు అయిన మృతుడు కుమార్ కు స్వాతి తో రెండవ వివాహం అయినట్లు, వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం అయినట్లు, మృతుడు అయిన కుమార్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు, ఈ క్రమంలో స్వాతి పట్టేపురం రాజవరపు మారుతీ బాబుతో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు, ఈ విషయమై భార్యాభర్తల మధ్య గొడవలు అవుతున్నట్టు, 11.02.2023వ తేదీ రాత్రి మద్యం సేవించి మృతుడు నిద్రిస్తున్న సమయంలో స్వాతి తన ప్రియుడు అయిన మారుతీ బాబును పిలిపించుకొని మెడకు తాడువేసి గొంతు నులిమి చంపడం జరిగింది. 12.02.2023వ తేదీ ఫిర్యాది కోడలు అయిన స్వాతి ఫోన్ చేసి మృతుడు రాత్రి పడుకొని ఉదయం లేవనట్లు చెప్పగా మృతుని నోటి నుండి నాలుక బయటకు వచ్చి చెవుల వెంట రక్తం కారుతూ మెడ చుట్టూ ఓర్సుకొని పోయిన గాయం ఉండటంతో స్వాతి చంపి ఉంటుంది అనే అనుమానంతో ఫిర్యాది ఇచ్చిన రిపోర్టు కు గాను ఎఫ్ ఐ ఆర్ చేయడం జరిగింది సదరు కేసుకు సంబందించి అప్పటి వినుకొండ టౌన్ సిఐ అయిన ఎస్పైఅశోక్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ పూర్తి చేసి కోర్టు నందు ఛార్జ్ షీట్ దాఖలు చేయడమైనది. సదరు కేసుపై పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఆదేశాలమేరకు ట్రైల్ మానిటరింగ్ ద్వారా ప్రస్తుత నరసరావు పేట డి.ఎస్.పి నాగేశ్వర రావు పర్యవేక్షణలో వినుకొండ పట్టణ సీఐ శోభన్ బాబు ఆద్వర్యంలో పోలీసు వారు సరైన సాక్షాదారులను ప్రవేశపెట్టగా కేసును ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దేసిరెడ్డి మల్లారెడ్డి ఎప్పటికప్పుడు కేసు కు సంబంధించిన న్యాయపరమైన పూర్వ దుష్టంతాలను వివరిస్తూ కేసు నిరూపణ అవడంలో కీలక పాత్ర పోషించారు సదరు కేసుకు సంబందించి 13 ఏ డీజే (అడిషనల్ జడ్జి)కోర్టు, నరసరావు పేట జడ్జి ఎన్ ఎన్. సత్యశ్రీ ఇద్దరు ముద్దాయిలకు జీవిత ఖైదు శిక్ష మరియు 10వేల రూపాయల జరిమానా విదిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

## పదే పదే చెప్తున్నా మీ తీరు మారడం లేదు

▸ **మంత్రుల పై సియం సీరియస్**


**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పదే పదే చెప్తున్నా..అయినా మీ తీరు మారడం లేదు. దూకుడుగా పనిచేయరు. శాఖలపై అవగాహన పెంచుకోరు. విపక్షంపై స్ట్రాంగ్‌గా వాయిస్ వినిపించరు. ఇలా అయితే ఇష్టమంటూ..క్యాబినెట్ మీటింగ్‌లో మంత్రుల తీరు సీరియస్ అయ్యారట సీఎం చంద్రబాబు. మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై చాలామంది వెంటనే గట్టిగా స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారట. మంత్రులు ఇంకా పూర్తిస్థాయిలో పనిచేయట్లేదని ముఖం మీదే చెప్పేశారట. 50శాతం మంది మంత్రులు చాలా విషయాల్లో వెనకబడ్డారని చెప్పారట. మంచి పనుల్ని ప్రజలకు చెప్పలేరా.? సందర్భానుసారంగా వెంటనే స్పందించలేరా అంటూ చురకలు అంటించినట్లు తెలుస్తోంది. పనితీరు మెరుగుపరచుకోకపోతే వేటు తప్పదనే మెసేజ్ ఇచ్చారట చంద్రబాబు. దీంతో క్యాబినెట్ విస్తరణపై ఊహాగానాలు ఊపందుకున్నాయ్. ఖాళీగా ఉన్న ఒక్క బెర్త్‌ను భర్తీ చేయడంతో పాటు ఇప్పటికే క్యాబినెట్‌లో ఉన్న కొందరికి ఉద్వాసన పలుకుతారన్న టాక్ బయలుదేరింది. చంద్రబాబు మంత్రివర్గంలో 24 మంది మంత్రులు ఉన్నారు. ఇంకో అమాత్య పదవి ఖాళీగా ఉంది. ఇప్పుడు ఆ ఒక్కస్థానాన్ని భర్తీ చేయడమా.? లేక మళ్లీ కొన్ని మార్పులు చేస్తారా.? అనే అంశం చర్చనీయాంశంగా మారింది. అయితే 24 మంది మంత్రుల్లో 18మంది వరకు ఫస్ట్ టైమ్ మినిస్టర్స్. ఇందులో చాలామంది పనితీరుపై సీఎం చంద్రబాబు గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలున్నాయ్.



**ఖాళీగా ఉన్న ఒక బెర్తు నాగబాబుకు :**

ఈ క్రమంలో విస్తరణ పక్కా అనే చర్చ జరుగుతోంది. ఖాళీగా ఉన్న ఒక బెర్తును నాగబాబుకు ఇస్తామని ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించారు. కానీ ఆయనను ఇంకా క్యాబినెట్‌లోకి తీసుకోలేదు. ఇక బీజేపీ కూడా మరో మంత్రి పదవిని కోరుతోందట. తమకు క్యాబినెట్‌లో ఒకే బెర్త్ ఇచ్చారని..రెండో పదవి కావాలంటున్నారట కమలనాథులు. ఢిల్లీ పర్యటనకు వెళ్తున్న చంద్రబాబు బీజేపీకి రెండో మంత్రిపదవిపై కూడా చర్చించే అవకాశం ఉందంటున్నారు. అదే సమయంలో జనసేనతో ఉన్న బంధాన్ని బలోపేతం చేయడం కోసం నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకునే విషయంపై కూడా స్పష్టత రావచ్చు. అయితే ఇప్పటికే క్యాబినెట్‌లో ఉన్న ఇద్దరు, ముగ్గురు మంత్రుల పనితీరుపై అయితే సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తితో ఉన్నారట. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరు, ముగ్గురికి ఉద్వాసన పలికి వారి స్థానంలో కొత్తవారిని తీసుకుంటారని అంటున్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు మరింత ప్రాధాన్యం కల్పించే యోచనలో చంద్రబాబు ఉన్నారట. కాపు సామాజిక వర్గానికి విస్తరణలో పెద్దపీట వేస్తారని కూడా చెప్పుకుంటున్నారు. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవడం ద్వారా జనసేన బలపడుతుందనేది ఓ పాయింట్ అయితే..బీజేపీకి రెండో మంత్రి పదవి ఇస్తే కేంద్రంతో బంధాలు మెరుగవుతాయన్నది మరో అంచనా. ఇద్దరు, ముగ్గురే కాదు అవసరమైతే సగం మంది మంత్రులను క్యాబినెట్ నుంచి తప్పించే అవకాశం లేకపోలేదంటున్నారు. ఇంకా ఆలస్యం చేసి జరగాల్సిన నష్టమంతా జరిగిపోయాక..మార్పులు, చేర్పులు చేసే బదులు..ఇప్పుడే క్యాబినెన్ షఫ్లింగ్ చేసి రెండో ఏడాది పాలనను పరుగులు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారట చంద్రబాబు. పనితీరు ఆధారంగా పదవులు కల్పించడం, సామాజిక, ప్రాంతీయ న్యాయం, కూటమి పార్టీలకు గౌరవం ఇవ్వడం..ఇవన్నీ సీఎం లక్ష్యాలని తెలుగు తమ్ముళ్లు చెప్తున్నారు. మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో మంత్రివర్గ విస్తరణ ద్వారా పార్టీకి, ప్రభుత్వానికి నూతన ఉత్తేజాన్ని, మరింత ఆత్మవిశ్వాసాన్ని కలిగించే ప్రయత్నమన్న చర్చ జరుగుతోంది. నిజంగానే క్యాబినెట్ విస్తరణ ఉంటుందా.? అమ్యాతులపై చంద్రబాబు ఆగ్రహానికి..క్యాబినెట్ విస్తరణకు సంబంధం ఉందా లేదా అనేది వేచి చూడాలి మరి.

## ఏడాదిలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వం చేసింది : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** తల్లికి వందనం.. పింఛన్ల పంపిణీ చెల్లింపులో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కూటమిప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, త్వరలోనే అన్నదాతా సుఖీభవ కింద అర్హత కలిగిన ప్రతిరైతుకు రూ. 20వేల ఆర్థిక సాయం అందించనున్నారని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా శుక్రవారం ప్రత్తిపాటి చిలకలూరిపేట మండలంలోని మానుకొండవారిపాలెం, కుక్కపల్లివారిపాలెం, వేలూరు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత వేలూరులో రూ. 38లక్షలతో ఆర్ డబ్ల్యూఎస్ కింద మరమ్మతులు చేపట్టిన నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రత్తిపాటి పున:ప్రారంభించారు. కుక్కపల్లివారిపాలెంలో రూ. 10లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం మానుకొండవారి పాలెంలో రూ. 32లక్షలతో చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణపనులకు శంఖుస్థాపన చేసి, సంగం డెయిరీ ఉత్పత్తిదారులకు స్వయంగా బోనస్ పంపిణీచేసి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఏడాదిలో కూటమిప్రభుత్వం చేసిన మంచి.. అభివృద్ధి దేశంలో మరే ప్రభుత్వం చేయలేదన్న ప్రత్తిపాటి.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది, అధికారులదేనని స్పష్టంచేశారు. కూటమిప్రభుత్వం మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటే ప్రజలతో పాటు, రాష్ట్రానికి కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉన్నంతో ప్రజలకు మంచి చేయడానికి ముఖ్యమంత్రి ఎంతగానో తపన పడుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వంపై.. చంద్రబాబు నాయకత్వంపై అసంతృప్తి లేకుండా అందరూ ఓర్పు సంయమనంతో ఆలోచించాలన్నారు. మానుకొండవారిపాలెం నాయకులు గట్టిగా వెంటపడి ప్రజల సమస్యతీర్చాలని పట్టుబట్టినందునే వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు కేటాయించామన్నారు. గ్రామంలోని మిగతా అభివృద్ధి పనుల్ని కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామన్నారు. చేసిన మంచిని చెప్పుకోవడంలో విఫలమయ్యే గతంలో టీడీపీ ఓడిపోయిందని, ఇప్పుడు ప్రజలు వాస్తవాలు గ్రహించి ప్రభుత్వ పనితీరుపై తమ అభిప్రాయాలు చెప్పాల్సిందేనని ప్రత్తిపాటి చెప్పారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నెల్లూరి సదాశివరావు,గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆలోచనను అధికారులు
# సమర్థవంతంగా అమలు చేయకుంటే ఎలా : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** యడ్లపాడు, చిలకలూరిపేట పొగాకు కొనుగోలు కేంద్రాల్లో 20 రోజుల్లో కేవలం 5వేల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారని, ప్రభుత్వ లెక్కల ప్రకారమే చిలకలూరిపేటలో 99వేల క్వింటాళ్ల నిల్వ ఉందని, ఇలా కొంటే మొత్తం పొగాకు ఎప్పటికి కొంటారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారుల్ని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన యడ్లపాడు స్పైసెస్ పార్క్‌లోని కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రైతుల సమస్యలు విన్న ప్రత్తిపాటి కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై అధికారుల్ని నిలదీశారు. రైతుల, కొనుగోళ్ల వివరాలు నమోదు చేయడంలో జరిగే జాప్యాన్ని నివారించాలని, అవసరమైతే మాన్యువల్ గా వివరాలు తీసుకొని రైతులకు ఇబ్బందిలేకుండా చూడాలన్నారు. ముఖ్యమంత్రి సదుద్దేశంతో రైతులకు న్యాయం చేయడానికి చేపట్టిన విధానంలోని లోపాల్ని సవరించాల్సిన బాధ్యత అధికారులేదనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. రోజుకు 300క్వింటాళ్లు కొంటే మొత్తం పొగాకు ఎప్పటికి కొంటారు. రోజుకు 300 క్వింటాళ్లు మాత్రమే కొనడంపై రైతులుతీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఇదేవిధంగా కొనుగోళ్లు జరిగితే మొత్తం పొగాకు ఎప్పుడు కొంటారని ప్రత్తిపాటి మార్క్ ఫెడ్ అధికారుల్ని నిలదీశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పొగాకు రైతులకు న్యాయం చేయాలని ప్రత్తిపాటి యంత్రాంగాన్ని ఆదేశించారు. సకాలంలో కూలీలు దొరక్క రైతులు పండాకును కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తున్నారని, దానికి కూడా క్వింటాకు రూ. 4 నుంచి రూ. 5వేలు చెల్లించేలా చూడాలన్నారు. కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పటికప్పుడే మార్క్ ఫెడ్ ఎండీ ఢిల్లీ రావుతో మాట్లాడిన ప్రత్తిపాటి... ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాల్ని ఆయనకు తెలియచేశారు. మరలా పంటలు వేసే సమయం వచ్చినా కొనుగోళ్లు పూర్తికాకుంటే ఎలాగన్న ప్రత్తిపాటి. యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టి ఒక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అయినా రైతులకు న్యాయం చేయాలన్నారు. యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు జరిగేలా సమస్యపై వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడితో మాట్లాడతానన్న ప్రత్తిపాటి, అవసరమైతే ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానన్నారు. చివరి ఆకు వం-కు కొనాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలు కాకుంటే ప్రభుత్వానికి ఎంతచెడ్డపేరు వస్తుందో యంత్రాంగం ఆలోచించాలన్నారు. సాంకేతిక కారణాలు.. సరుకు నాణ్యత... ఇతరత్రా అంశాలను సాకుగా చూపి, గొప్పపనిని నీరుగారుస్తూ, రైతులకు అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని ప్రత్తిపాటి హెచ్చరించారు. పొగాకు కొనుగోలు కేంద్రం పరిశీలనకు వెళ్లిన ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, పిచ్చయ్య, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో రెండో విడత భూసమీకరణకు బ్రేక్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఏపీలో అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా రెండో విడత భూసమీకరణ చేపట్టిన ప్రభుత్వానికి వరుస షాకులు తగులుతున్నాయి. గతంలో సేకరించిన 36 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు న్యాయం చేయకుండా మళ్లీ రెండో విడత భూసమీకరణ పేరుతో జనాల్లోకి వెళ్తున్న అధికార పార్టీ నేతలపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో ఏకంగా తాజాగా జరిగిన కేబినెట్ భేటీలోనే మంత్రులు ఈ భూసేకరణ వద్దంటూ సీఎం చంద్రబాబుకు తేల్చిచెప్పేశారు.


రాజధాని నిర్మాణం పేరుతో ప్రభుత్వం రెండో విడతలో దాదాపు 40 వేల ఎకరాలకు పైగా భూమిని అమరావతి గ్రామాల్లో సమీకరించేందుకు సిద్ధమైంది. అయితే అభ్యంతరాల నేపథ్యంలో ఈ 40 వేల ఎకరాలు కాస్తా 30 వేలు, 25 వేలకు తగ్గిపోతోంది. అయితే ఇప్పుడు మొత్తంగా భూసమీకరణే వద్దంటూ రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ముందుగా భూములిచ్చిన రైతులు తమకు న్యాయం చేసి రెండో విడతకు వెళ్లాలని కోరుతుండగా.. రెండో విడత భూములిచ్చిన వారు సైతం అప్పట్లో భూములిచ్చిన వారికే న్యాయం చేయలేదు, మాకెప్పుడు న్యాయం చేస్తారని ప్రశ్నిస్తున్నారు.

**అమరావతి నిధుల్లో వెయ్యి కోట్ల మళ్లింపు ? ప్రభుత్వం క్లారిటీ ఇదే..!**

ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన కేబినెట్ భేటీలోనూ ఈ ప్రభావం కనిపించింది. కేబినెట్ భేటీలో అమరావతిపై వాడీవేడీ చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పదేళ్లు పనులేవీ జరగకపోవడంతో ల్యాండ్ పూలింగ్ పై అమరావతిలో ఆందోళన వ్యక్తమవుతోందని మంత్రులు సీఎంకు తెలిపారు. సీఎం చంద్రబాబు, నారాయణ మినహా మంత్రులు ఈ భూసమీకరణకు అభ్యంతరాలు చెప్పినట్లు సమాచారం. రెండో విడత ల్యాండ్ పూలింగ్ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా పడుతున్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. మరోవైపు అమరావతిలో తాజా ల్యాండ్ పూలింగ్ పై పవన్ కళ్యాణ్ సహా జనసేన మంత్రులు సైతం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది వైసీపీ అధినేత జగన్ కు అవకాశం ఇవ్వడమే అని పవన్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నే ఎదుర్కున్నాం, వైసీపీ ఎంత అని చంద్రబాబు ఆయన్ను వారించే ప్రయత్నం చేశారు. మీరు చాలా మాట్లాడతారు, జగన్‌ను ఎదుర్కోవడానికి ఏం చేశారంటూ కౌంటర్ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు అమరావతి పనుల్ని చూసి రమ్మని చెప్పానుగా.. ఎంత మంది వెళ్లారంటూ లోకేష్‌ను చూసి చంద్రబాబు వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అమరావతి విషయంలో నారాయణ బ్యూరోక్రాట్ లా వ్యవహరిస్తున్నారని నాదెండ్ల మనోహర్ ఆక్షేపించారని సమాచారం. ఫైనల్‌గా రెండో విడత పూలింగ్ చేపడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని చంద్రబాబుకు మెజార్టీ మంత్రులు చెప్పేసినట్లు తెలుస్తోంది. దీంతో పూలింగ్ విరమించుకోవాలని వారు సీఎంకు సూచించారు. దీనిపై చంద్రబాబు ప్రస్తుతానికి ఏ నిర్ణయం తీసుకోకున్నా త్వరలో కీలక ప్రకటనలు తెలుస్తోంది.

## అమ్మవార్లకు ఆలయ సారే కార్యక్రమం

- ఆలయ కమిటీ సభ్యురాలు ఎం. ధనలక్ష్మి టీం ఆధ్వర్యంలో




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ఆషాడ మాసం సందర్భంగా అమ్మవార్లకు ఆలయ ఆడపడుచులు దాదాపు 400 మంది 108 రకాల సారెను ఆలయంలో ఉన్న అన్నపూర్ణ అమ్మవారికి, పద్మావతి అమ్మవారికి ,ఆండాళ్ అమ్మవారికి, ఆడపడుచులు అందించిన సారే కార్యక్రమం ఆలయంలో అంగరంగ వైభవంగా అమ్మవారికి పసుపు కుంకుమ చందనంతో పాటుగా పంచామృత అభిషేకము చేసి ఆడపడుచులు అందరూ కూడా అమ్మవారికి తీసుకువచ్చిన పసుపు కుంకుమలతో కోలాటం, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి సారె కార్యక్రమాన్ని అర్చకుల సమక్షంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ ఆషాడమాసంలో ప్రారంభంలో అమ్మవారు మొదట వారాహి రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు తరువాత వారాహి ఉగ్రరూపంలో ఉన్న అమ్మవారిని శాంత పరచుటకు పసుపు కుంకుమలు సౌమంగళ ద్రవ్యములతో అమ్మవారికి అందించడం జరిగిందన్నారు. సారె కార్యక్రమంతో అమ్మవారు ఉగ్రరూపం నుంచి శాంత రూపంలోకి వచ్చి ప్రకృతిలోని సిరిసంపదలు సౌభాగ్యములు సకలజనులకు సమృద్ధిగా అందిస్తుందని, అమ్మవారికి పసుపు కుంకుమలు అందించడంతో ఆడపడుచులు అందరి యొక్క సౌభాగ్యములు సిరిసంపదలు అమ్మవారు చల్లగా నిండు నూరేళ్లు కాపాడుతుంది అనే నమ్మకంతో అందరూ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కంచర్ల ఆంజనేయులు ఆలయ, ప్రెసిడెంట్ వేణుగోపాల్, సెక్రెటరీ గజవల్లి శివన్నారాయణ, వైస్ ప్రెసిడెంట్ శివారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కాకి బ్రహ్మేశ్వర రావు, గమాడెం ధనలక్ష్మి, చెరుకూరి శాంతి,మక్కిన అరుణ,శేషం నాగలక్ష్మి, వడ్లమూడి రత్న, ఆలయ కమిటీ ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు మాధవ్

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్... మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్... మాధవ్ ను మంగళగిరి శాలువాతో సత్కరించారు. ప్రతిపక్షంలో ఉండగా శాసనమండలిలో ప్రజాసమస్యలపై కలిసి పోరాడిన సందర్భాన్ని ఇద్దరు నేతలు నెమరువేసుకున్నారు. మృదు స్వభావిగా పేరున్న మాధవ్ కు రాష్ట్ర సమస్యలపై సంపూర్ణమైన అవగాహన ఉంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని లోకేష్ అన్నారు.

## మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే ఉపేక్షించేది లేదు : మంత్రి అనిత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాల విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్‌తో ఆమె ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలపై ఇలాంటి చర్యలకు దిగుతున్న వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విద్యార్థినులకు లైంగిక వేధింపుల ఘటనలో బాధ్యులను సస్పెండ్ చేశామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టామన్నారు.

## కందులు కొనుగోలు చేయండి

- **దాల్ మిల్లర్లతో సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**

**నరసరావు పేట, మేజర్ న్యూస్ :** కంది ధరలు తగ్గుతున్న నేపథ్యంలో జిల్లా రైతుల నుంచి కందులు కొనుగోలు చేయాలని దాల్ మిల్లర్లను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు కోరారు. వినుకొండ, దాచేపల్లి మండలాల్లో రైతుల వద్ద ఉన్న కందులను మిల్లర్లు మెరుగైన ధర చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. ఈ వారంలోగా రైతులకు, మిల్లర్లకు ఆమోద యోగ్యమైన ఒక ధరను మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా నిర్ణయించి కొనుగోళ్లు ప్రారంభించాలన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కందుల కొనుగోలుపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు దాల్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జీబీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో :** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించటం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నగరంలోని ఓల్డ్ క్లబ్ రోడ్ లో జీబీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఎమ్మెల్యే నసీర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరలలో నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పేద ప్రజలకు వైద్య సేవలను సత్వరంగా, నాణ్యంగా అందిస్తున్నామని తెలిపారు. గుంటూరు వంటి నగరాలలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు కావడం మంచి పరిణామమని చెప్పారు. అధునాతన, సాంకేతిక పరమైన వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గతంలో ఏదైనా పెద్ద అనారోగ్య సమస్య వస్తే విజయవాడ హైదరాబాద్ వంటి నగరాలకు పరుగులు తీసే వారని, ఇప్పుడు మల్టీ స్పెషాలిటీ వైద్యం గుంటూరులోకి అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఇలాంటి వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్న జీబీఆర్ యాజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## రైతులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా మార్కెట్లో ఎరువుల సరఫరా చేయాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మంగళగిరి లో రాష్ట్ర వ్యవసాయ శాఖ సమావేశ మందిరములో ఎరువుల తయారీ దారులు,రాష్ట్ర టోకు , రిటైల్ వ్యాపారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఎరువుల పంపిణీ ,లభ్యత నిర్వర్తించాల్సిన పాత్రపై సమన్వయ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రములోని అన్ని ప్రాంతాల్లో నీటి ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండి జలకళను సంతరించుకున్నాయన్నారు. ,ఎక్కువ ప్రాంతాలలో కాలువలకు నీటిని విడుదల చేయడం వల్ల వరి నాట్లు, మెట్ట పంటలలో కలుపు ,అంతరకృషి , పై పాటుగా ఎరువులను పంటలకు అందించాల్సి ఉందని చెప్పారు. వ్యవసాయ కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్న ప్రస్తుత పరిస్థితులలో మన రాష్ట్ర రైతాంగ విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఎరువుల లభ్యత విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని వ్యాపారులను కోరారు. ఎరువుల లభ్యతకు దోహదపడే తయారీ, సరఫరా,రవాణా అంశాలలో ప్రధాన భూమిక పోషిస్తున్న ఎరువుల తయారీ దారులు, రాష్ట్ర హోల్ సేల్ టోకు వ్యాపారులు టైల్ – చిల్లర వ్యాపారులతో సంయుక్తంగా సమన్వయ సమావేశం జరి పారు. వారు మాట్లాడుతూ రాష్ట్రములో రైతాంగానికి ఎరువుల సరఫరా, లభ్యతకు అన్ని విధాల సహకారం అందిస్తామని సంయుక్త ప్రకటన విడుదల చేసారు. ఎరువుల తయారీ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు రిటైల్ చిల్లర వ్యాపారులకు నేరుగా రైల్వే గూడ్స్ రేకు పాయింట్ నుండి ఉచిత లారీ రవాణా సౌకర్యం ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. తద్వారా రిటైల్ వ్యాపారులకు ఎరువులపై రవాణా ఖర్చు తగ్గుతుందని తెలిపారు డిల్లీ రావు తెలిపారు.,ఎరువుల అమ్మకం ధరల విషయంలో ప్రధాన అంశంగా ఉన్న రవాణా ఖర్చును తగ్గించే ఉద్దేశంతో ,కేంద్ర ప్రభుత్వమునకు ప్రతిపాదించిన మూడు రైల్వే గూడ్స్ రేకు పాయింట్లు అయిన హిందూపూర్, అనకాపల్లి మరియు మదనపల్లి లలో అనకాపల్లికి కేంద్రం అనుమతి మంజూరు చేసిందని తెలుపుతూ ,డిల్లీ రావు రాష్ట్ర రైతాంగం తరుపున ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనుమతుల చివర దశలో వున్న మిగిలిన రెండిటికి కూడా మంజూరు త్వరలో పూర్తి అవుతాయి అన్నారు.

# తాగునీటి సరఫరాలో బాధ్యతగా వ్యవహరించాలి

## ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశం



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో త్రాగునీటి సరఫరాలో ఇంజినీరింగ్ అధికారులు, కార్యదర్శులు భాధ్యతగా, అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ స్తంబాల గరువు, గుజ్జనగుండ్ల రిజర్వాయర్లను డ్రోన్ ద్వారా పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి రిజర్వాయర్ ని నిర్దేశిత గడువు మేరకు శుభ్రం చేయాలన్నారు. ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా త్రాగునీటి సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలని, ఎక్కడైనా కలుషిత నీటి సరఫరాని గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. అలాగే పైప్ లైన్ లీకులను ఎప్పటికప్పుడు మరమత్తు చేయించాలని, త్రాగునీటి సరఫరాలో అప్రమత్తంగా ఉండాలన్నారు. రిజర్వాయర్లను శుభ్రం చేసిన వివరాలను ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేసి, నమోదు చేయాలని ఆదేశించారు. ఆయా రిజర్వాయర్ల పరిధిలో పచ్చదనం పెంపుకు కేటాయించిన మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుద్య పనులను పరిశీలించి, కార్మికులు మధ్యాహ్నం సమయంలో డ్రైన్లు శుభ్రం చేయడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ లు మధ్యాహ్నం సమయంలో కార్మికుల పనితీరుని మెరుగ్గా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయాలని, కమర్షియల్ సంస్థలు వ్యర్ధాలను రోడ్ల మీద వేయకుండా నోటీసులు ఇవ్వాలన్నారు. పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుంటూరులో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణం

## నగర కమిషనర్ వెల్లడి

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో ఐటిసి బంగారు భవిష్యత్ నగరపాలక సంస్థతో కలిసి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కమ్యూనిటి టాయ్ లెట్స్ నిర్మాణం, స్కూల్స్ లో డైనింగ్ హాల్స్ నిర్మాణం చేయడం అభినందనీయమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఐటిసి బంగారు భవిష్యత్ సంస్థ నిర్మాణం చేసిన స్థానిక ఎన్జీఓ కాలనీ మునిసిపల్ స్కూల్లో విద్యార్ధినీల కోసం డైనింగ్ హాల్, తుఫాన్ నగర్ లో కమ్యూనిటి టాయ్ లెట్స్ ను పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవితో కలిసి కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా ఐటిసి గుంటూరు నగరంలో పలు సేవా, ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించడానికి నగరపాలక సంస్థతో కలిసి కృషి చేస్తుందన్నారు. ప్రధానంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రత్యేక కృషి చెస్తుందన్నారు. తుఫాన్ నగర్ లో కమ్యూనిటి టాయ్ లెట్స్ నిర్మాణం ద్వారా షుమారు 35 పేద కుంటుంబాలు నివశించే ప్రాంతంలో బహిరంగ మలమూత్ర విసర్జన లేకుండా చేసారన్నారు. అలాగే ఎన్జీఓ కాలనీ మునిసిపల్ స్కూల్ లో ప్రత్యేకంగా విధ్యార్ధినీల కోసం షుమారు 2 వందల మంది సామర్ధ్యంతో డైనింగ్ హాల్ నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు. సదరు స్కూల్ లో తడి వ్యర్ధాలను 45 రోజుల పాటు శాస్త్రీయ పద్దతిలో నిర్వహించి, ఎరువు తయారు చేసి, మొక్కలకు వినియోగిస్తున్నారన్నారు. శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ పర్యావరణం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి, పిల్లలు ఆరుబయట ఆహారం తీసుకోకుండా డైనింగ్ హాల్ నిర్మాణం చేసిన ఐటిసి సంస్థ ప్రతినిధులను అభినందిస్తున్నామన్నారు.స్కూల్ లో వ్యర్ధాల, వర్షం నీటి నిర్వహణ చేయడంలో ఐటిసి కృషి ద్వారా విద్యార్ధులకు వాటి పట్ల ఆసక్తి పెరిగి ఇంటిలో కూడా అమలు చేయడానికి వీలు కల్గుతుందన్నారు. ఐటిసి ఏబిడి వైస్ ప్రెసిడెంట్ వీరా స్వామీ మాట్లాడుతూ తుఫాన్ నగర్ లో రూ.12 లక్షలతో కమ్యూనిటి టాయ్ లెట్స్, ఎన్జీఓ కాలనీ మున్సిపల్ స్కూల్ లో రూ.8 లక్షలతో డైనింగ్ హాల్ నిర్మాణం చేసి అందించామని తెలిపారు. ఇప్పటికే నగరంలో ఐటిసి బంగారు భవిష్యత్ ద్వారా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఐటిసి బంగారు భవిష్యత్ పిఎం గౌరీ నాయుడు, ఫినిష్ సొసైటీ మేనేజర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### టెండర్ ఆమోదం పొందిన పనులు సజావుగా సాగటం లేదు

# కాంట్రాక్టర్లు, ఇంజనీర్లపై చర్యలు తప్పవు

## నగర కమిషనర్ హెచ్చరిక



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో టెండర్ ఆమోదం పొందిన అభివృద్ధి పనులు క్షేత్ర స్థాయిలో ఆశించిన స్థాయిలో జరగడం లేదని, పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లు, పర్యవేక్షణ అధికారులపై చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ చాంబర్ లో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబందించి తమ నుండి ఆమోదం పొందిన టెండర్లకు వర్క్ ఆర్డర్ లు ఇచ్చి, క్షేత్ర స్థాయిలో చేయించడంలో ఇంజినీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. ప్రాధాన్యత కల్గిన పనుల్లో కూడా తీవ్ర నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేసి, ఇక నుండి భాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు మేరకు నాణ్యతా ప్రమణాలు పాటిస్తూ చేయాలన్నారు. ఎమినిటి కార్యదర్శులకు జాబ్ చార్ట్, క్షేత్ర స్థాయి పనుల పరిశీలనపై శిక్షణ ఇవ్వాలని ఎస్ఈ నియా ఆదేశించారు. అభివృద్ది పనుల పురోగతిపై ప్రతి వారం సమీక్ష చేస్తామన్నారు. పూడికతీత పనులపై సమీక్షించి, నగరంలోని మేజర్, మీడియం డ్రైన్లలో నూరు శాతం పూడిక పనులు జరగాలని ఆదేశించామని, పనులను తమ రోజువారీ క్షేత్ర స్థాయి విజిట్ లో పరిశీలిస్తామన్నారు. డ్రైన్లలో తప్పనిసరిగా ఆక్రమణలు తొలగించిన తర్వాతనే పూడిక తీయాలన్నారు. అలాగే విభాగానికి సంబందించి కోర్ట్ కేసుల్లో కౌంటర్లు సకాలంలో దాఖలు చేయడం, ప్యారా వైజ్ రిమార్క్స్ ఇవ్వడం చేయాలన్నారు. అధిక ప్రాధాన్యత కల్గిన పనులను వేగంగా చేపట్టడానికి ఈఈలు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఈఈ కోటేశ్వరరావు, ఏడిహెచ్ శాంతి, మేనేజర్ బాలాజీ బాషా, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలి: సీఎం



**గుంటూరు, మేజర్ న్యూస్:** జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. సమర్థమైన పన్ను వసూళ్ల ప్రక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు కానున్న జీఎస్టీ ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.

# వ్యవస్థల నాశనం, ప్రజల్ని వేధించడం తప్ప జగన్ చేసింది శూన్యం : చీఫ్ విప్ జీవీ

▸ వినుకొండలో సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ చైర్మన్ మక్కెన







**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జగన్ అయిదేళ్ల పాలనలో వ్యవస్థల్ని నాశనం చేయడం, ప్రజల్ని వేధించడం తప్ప చేసింది శూన్యం అని ధ్వజమెత్తారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అయిదేళ్ల వారి అరాచకాలు, ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధే తమ సుపరిపాలనకు నిదర్శనంగా చెప్పారాయన. వినుకొండ 9వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. సంక్షేమ పథకాలపై స్థానికులకు అవగాహన కల్పించి కరపత్రాలు అందించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడి న ఛీప్‌విప్ జీవీ ఆంజనేయులు గత పాలకులు రాజ్యాంగ వ్యవస్థలపై దాడులు చేసి, చిన్న కాంట్రాక్టర్లను వేధించారని విమర్శించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద 2014-19 మధ్య జరిగిన పనులకు రూ.250 కోట్ల బిల్లులను క్లోజ్ చేయడం వారి దుర్మార్గాలకు నిదర్శనం అన్నారు. 3.5 లక్షల మంది చిన్న కాంట్రాక్టర్లపై కక్షగట్టి బిల్లులు నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక వారికి న్యాయం చేయడం మొదలుపెట్టామన్న జీవీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవ, కేంద్రం సహకారంతోనే అది సాధ్యమైందన్నారు. ఇవేగాక వైసీపీ హయాంలో బీసీలు, దళితులు, మైనార్టీలపై దారుణమైన రీతిలో దాడులు జరిగాయని, వైకాపా నేతలు నాడు చూపించిన రప్పారప్పా రాజకీయానికే ప్రజలు వారిని 151 నుంచి 11కి పడగొట్టారని చురకలు వేశారు. జగన్ ఆ విషయం ఇకనైనా గమనిస్తే మేల ని హితవు పలికారు. చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు ఇస్తున్న ఆశీస్సులతో ఎన్డీఏ పాలన మరో 30-40 ఏళ్లు కొనసాగుతుందని, స్వర్ణాంధ్ర లక్ష్యంగా తాము ముందుకెళు తున్నామని స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 16,437 ఉపాధ్యాయ పోస్టులకు పరీక్షలు నిర్వహించామని, త్వరలో నియామకాలు పూర్తవుతాయని తెలిపారు. 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీని నెరవేర్చేలా మంత్రి లోకేష్ విదేశాల్లో పెట్టుబడులు ఆకర్షించి రూ.9.34 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు సాధించారని, వాటితో 8.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. దాదాపు 65వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్న ఒక్క అమరావతిలోనే లక్షకు పైగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. తెలుగుదేశం గత ప్రభుత్వంలోనే 72శాతం పూర్తి అయిన పోలవరాన్ని కనీసం 2శాతం కట్టని జగన్ అసలు రైతుల గురించి ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతున్నారో కూడా అర్థం కాలేదని చురకలు వేశారు. ప్రాజెక్టులను పాడు బెట్టడమే కాకుండా రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వని వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు అదే రైతుల పేరిట రాజకీయం చేయాలని చూడడం సిగ్గుచేటన్నారు. స్థానికంగా వినుకొండ పట్టణానికి తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.210 కోట్లు తెచ్చామని, త్వరలో ఇంటింటికీ కనెక్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. రామలింగేశ్వరస్వామి ఘాట్‌రోడ్, తారురోడ్డు, గుడి అభివృద్ధితో పాటు వినుకొండను పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే పనులు చేపడతామని తెలిపారు. సంక్షేమ పథకాలు పార్టీలకు అ-తీతంగా అందిస్తామని, రాజకీయ వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## రాజధాని ప్రాంత రైతులకు ప్రభుత్వం స్పష్టమైన హామీ అందించాలి

**– 12వ రోజు రిలే నిరసన దీక్షలో ఏ ఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు**




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి తమ పొలలు, స్థలాలను సైతం త్యాగం చేస్తున్న రైతుల కష్టాలను త్యాగాలను గుర్తించి వారి త్యాగానికి ప్రతిఫలంగా ప్రభుత్వ నుండి స్పష్టమైన హామీ అందించాలని ఏ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక తాడికొండ మండలం నిడుముక్కల గ్రామంలో ఏ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రాజధాని రైతులకు అండగా చేపట్టిన రిలే నిరసన దీక్షలు 12 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసేందుకు అనేకమంది రైతులు తమ యొక్క పొలాలను త్యాగం చేసి రాజధాని ప్రాంతా అభివృద్ధికి ఎంత కృషి చేశారని ఆ నేపథ్యంలోని మరోసారి రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ కు ముందుకు వస్తున్న నేపథ్యంలో ముఖ్యంగా రాజధాని ప్రాంతంలోని ల్యాండ్ పోలింగ్ భూములు ఇచ్చే రైతులకు ప్రభుత్వం ఎకరానికి కోటి రూపాయలు, పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన 1250 గజాల భూమి అందించాలని, రైతు కూలీలకు ప్రతి నెల 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని, రెండవ ల్యాండ్ పోలింగ్ వల్ల నష్టపోయిన రియల్ ఎస్టేట్ ప్రమోటర్లకు తగిన నష్టపరిహారం అందించాలని అన్నారు. గతంలో ల్యాండ్ పూలింగ్ కు భూములు ఇచ్చి అనేకమంది నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈసారి స్పష్టమైన హామీ రైతులకు ఇచ్చిన తర్వాతే భూములు తీసుకునేందుకు ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న తమ భూములను ఇవ్వటం వలన తాము తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని దీని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. 12 రోజుల నుండి రైతుల రాజధాని ప్రాంతంలోని వివిధ గ్రామాలలో రైతులకు అండగా నిలుస్తూ రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం సాగించాలని అన్నారు.

## చెరువులో శవమై తేలిన రౌడీషీటర్ భరత్



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి ఐతానగర్ కు చెందిన రౌడీషీటర్ మాతంగి భరత్ మృతదేహం స్థానికంగా ఉన్న చెరువులో వెలుగు చూసింది. శుక్రవారం ఉదయం భరత్ మృతదేహం ఐతనగర్ చెరువులో తేలుతూ ఉండటాన్ని స్థానికులు గుర్తించి టూ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇటీవల పోలీసులు ఓ కేసు విచారణకు వెళ్లగా భరత్ చెరువులో దూకినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఓ కేసు విచారణలో పోలీసుల నుండి తప్పించుకునేందుకు రౌడీ షీటర్ భరత్ ఇదే చెరువులో దూకి సాయంత్రం వరకు పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి

భరత్ ఇటీవలే కండిషన్ బెయిల్ మీద ఇంటికి వచ్చాడు. రౌడీ షీటర్ భరత్ పై వివిధ పోలీస్ స్టేషన్లలో మొత్తం 13 కేసులు ఉన్నాయి. శుక్రవారం ఉదయం చెరువులో భరత్ శవమై కనిపించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు, ఆవేదనకు లోనయ్యారు. తన బిడ్డను కావాలని చంపేశారంటూ భరత్ తల్లి, సోదరుడు ఆరోపించారు. భరత్ చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న కుటుంబం చెరువులో పడి ఉన్న భరత్ మృతదేహాన్ని చూసి కన్నీరు పర్యంతరమైంది. కండిషన్ బెయిల్ మీద వచ్చి ఇది మూడో నెల అని నా బిడ్డను కావాలని చంపేశారంటూ తల్లి మాతంగి సుశీల ఆరోపించింది. మా వాడికి ఈత పూర్తిగా వచ్చునని ఎవరో ముగ్గురు వచ్చి మా వాడిని తీసుకు వెళ్లారని వారే చంపేసి ఉంటారంటూ ఆమె ఆందోళన వ్యక్తం చేసింది. అయితే రౌడీ షీటర్ భరత్ పై గత సంవత్సరం నవంబర్ 18 వ తేదీన స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫోక్సో కేసు నమోదు అయ్యింది. ఆ కేసు విషయంపై గత సంవత్సరం నవంబర్ 24వ తేదీన కోర్టులో హాజరు పరచడంతో అప్పటి నుంచి తదుపరి విచారణకు కోర్టుకు వెళ్లకుండా గైర్హాజర్ ఆవుతున్న భరత్ పై ఫోక్సో కేసు విషయమై అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఈ అరెస్టు వారెంట్ తీసుకుని పోలీసులు ఇటీవల ఇంటికి వెళ్లారు. పోలీసులను చూసిన నేపద్యంలో భరత్ చెరువులోకి దూకి తప్పించుకునే ప్రయత్నం చేశారు.. కాగా భరత్ పై వివిధ పోలీస్ స్టేషన్లో 13 కేసులు నమోదు కాగా ఆరు చోరీ కేసులు, మూడు పోక్సో, రెండు దారి దోపిడి, కొట్లాట కేసు ఒకటి



బైండవర్ కేసులు ఉన్నాయి. గతంలో కూడా పోలీసులను చూసి పారిపోయే క్రమంలో చెరువులో దూకిన భరత్ పోలీసులు కళ్ళు కప్పి రోజంతా ముప్పతిప్పలు పెట్టిన సంఘటన స్థానికులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మృతదేహాన్ని చెరువు నుండి బయటకు తీసి పోస్టార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.